పోలీస్ ప్రజావాణికి 8 ఫిర్యాదులు

ఫిర్యాదులను స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ వీరారెడ్డి

వనపర్తి టౌన్, జూన్ 10 : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి 8ఫిర్యాదులు అందాయని అదనపుఎస్పీ వీరారెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని పలుప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరస్పర గొడవల ఫిర్యాదులు 3, భార్యాభర్తల ఫిర్యాదులు 1, భూ సంబంధిత 4, మొత్తం 8 ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు.

బదిలీలు పారదర్శకంగా చేపట్టాలి

మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు యూనస్‌పాషా

- ఎస్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు

గద్వాల, జూన్ 10 : ఉపాధ్యాయులకు ప్రభుత్వం చెల్లించాల్సి పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించి, ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న బదిలీలు పారదర్శకంగా చేపట్టాలని ఎస్‌టీయూటీఎస్ జిల్లా అధ్యక్షుడు యూనస్‌పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్‌టీయూటీఎస్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని సోమవారం జిల్లా అధ్యక్షుడు యూనస్ పాషా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం జీవో 317 సమస్యలు పరిష్కరించాలని, ప్రతిపాఠశాలలో ప్రారంభం నాటికి స్కావెంజర్‌లను నియమించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేసి సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పెండింగ్ బిల్లులు (జీపీఎఫ్, సరెండర్‌లివ్, మెడికల్ బిల్స్, పీఆర్సీ ఏరియర్స్)లను వెంటనే క్లియర్ చేయాలన్నారు. మోడల్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు చేపట్టాలన్నారు. స్పెషల్ బీఈడీ చేసిన వారికి ప్రమోషన్స్ కల్పించి, 2017 డీఎస్సీ ఉపాధ్యాయులకు గత పీఆర్సీలో జరిగిన నష్టాన్ని సవరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, రాష్ట్రకార్యదర్శి చెన్నకేశవులు పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

వనపర్తి టౌన్, జూన్ 10 : ఉపాధ్యాయ పదోన్నతుల్లో అర్హత గల ఎస్జీటీ ఉపాధ్యాయులకు అవకాశాలు కల్పించాలని ఎస్జీటీ సంఘం నాయకులు కోరారు. సోమవారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిని ఆయన స్వగృహంలో ఎస్జీటీ సంఘం నాయకులు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎస్జీటీ సంఘం జిల్లా అధ్యక్షుడు రామ్మూర్తి, కార్యదర్శి బాలరాజు, రాష్ట్ర కార్యదర్శి నరేందర్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, రవిరాజు, శ్రీనివాసులు, సతీశ్‌కుమార్, రాజేశ్, నిరంజన్ ఉన్నారు.

బీటీరోడ్డు పనుల పరిశీలన

కొలతలు చేపడుతున్న ఈఎన్‌సీ కనకరత్నం, జిల్లా పంచాయతీరాజ్ అధికారులు

పాన్‌గల్, జూన్ 10 : మండలంలోని మాందాపూర్ నుంచి కంబళాపూర్ వరకు చేపట్టిన బీటీరోడ్డు పనులను సోమవారం పంచాయతీరాజ్‌శాఖ ఈఎన్‌సీ కనకరత్నం, శివకుమార్ అధికారులతో కలిసి సందర్శించి కొలతల ద్వారా రోడ్డు నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. 2014 ఏడాదిలో బీఆర్ఎస్ ప్రభుత్వం బీటీరోడ్డు పనులకు రూ.3.15కోట్లు మంజూరు చేసింది. బీటీరోడ్డు పనుల నిర్మాణక్రమంలో రోడ్డు వెడల్పు పెంచడం వల్ల రైతులు కొంత భూములను కోల్పోయారు. తమకు భూపరిహారం వచ్చేవరకు పనులు చేయవద్దని కాంట్రాక్టర్‌పై కొందరు రైతులు కలిసి హైకోర్టులో కేసు వేశారు. పదేండ్లవరకు కేసు కొనసాగగా కోర్టు తుదిదశకు చేరింది. దీంతో ఈఎన్‌సీ అధికారి కనకరత్నం ఆధ్వర్యంలో అధికారులు ఘటనా ప్రదేశాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న బీటీ రోడ్డు క్యూసీ పనులు కొలతలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఈ సు బ్బారావు, అధికారులు రామ్మోహన్, ఈఈ మల్లయ్య, డీఈ చెన్నయ్య, ఏఈలు విద్యాసాగర్‌రెడ్డి, రమణ పాల్గొన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మోహన్‌కుమార్‌యాదవ్

వనపర్తి టౌన్, జూన్ 10: తెలంగాణ రాష్ట్ర ఫెడరేషన్ ఆఫ్ జిల్లా కోర్టుల ఉపాధ్యక్షుడిగా వనపర్తి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మోహన్‌కుమార్‌యాదవ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లోని రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో సోమవారం తెలంగాణ రాష్ట్రానికి చెందిన 33 జిల్లాల ఫెడరేషన్ ఆఫ్ జిల్లా కోర్టుల అధ్యక్షుల రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో వనపర్తి జిల్లా అధ్యక్షుడు మోహన్‌కుమార్‌యాదవ్‌ను రాష్ట్ర కమిటీకి ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులుగా రంగారెడ్డి కోర్టు అధ్యక్షుడు కొండల్‌రెడ్డి, కార్యదర్శిగా నాంపల్లి క్రిమినల్ కోర్టు ఉపాధ్యక్షులు రాజవర్ధన్‌తోపాటు మిగతా కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి మంచి అవకాశం దొరికిందని ఆయన అన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకుందాం

అమరచింత, జూన్ 10 : దేశంలోని పేదలు, రైతు కూలీలకు ఏడాదిలో రెండు వందల రోజులు ఉపాధి కల్పించే గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కాపాడుకుందామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే ఉపాధిహామీ చట్టం, అనేక సవాళ్లు అనే రాష్ట్ర స్థాయి సదస్సుకు రైతులు, రైతు కూలీలతో కలిసి వెళ్లారు. ఈ సదస్సుకు రాష్ట్ర అటవీశాఖ మంత్రి సీతక్కతోపాటు పలువురు జాతీయ స్థాయి నాయకులు, కేరళ ఎంపీ సదాశివం తదితరులు వస్తున్నారని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME & DOB

I, CHAVVA YADAIAH, S/o. Chavva Narasimha, R/o. H.No. 6-45, Buddharam Village, Gopalpet Mandal, Wanaparthy Dist., Telangana. I am Changing My Name from CHAVA YADAGIRI, S/o. C.Narasimloo to CHAVVA YADAIAH, S/o. Chavva Narasimha.
My Date of Birth is 01-07-1971.

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజావాణికి ప్రాధాన్యత ఇవ్వాలి

- 56 ఫిర్యాదులు వచ్చాయి
- జోగుళాంబ కలెక్టర్ సంతోష్

గద్వాలలో ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

గద్వాల, జూన్ 10 : ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఆసరా పింఛన్లకు 23, ధరణిపై10దరఖాస్తులతో పాటు మొత్తం 56 ఫిర్యాదులు అందాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాకు చెందిన అక్షయ నీట్‌పరీక్షలో జాతీయ స్థాయిలో మంచి ర్యాంకు సాధించినందుకు ఆమెతో పాటు వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు అపూర్వచౌహాన్, వెంకటేశ్వర్లు, ఆర్డీవో రాంచందర్, ఏవో వీరభద్రప్ప పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై అధికారుల చిత్తశుద్ధి

ప్రజావాణిలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

వనపర్తి, జూన్ 10: ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కలెక్టర్, సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ప్రశంసించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజావాణిలో కలెక్టర్, అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల పరిశీలించి చూపుతున్న పరిష్కార మార్గాలు చాలా అద్భుతంగా ఉన్నాయని, వీటిని హైదరాబాద్‌లో మంగళ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న ప్రజావాణిలో అమలు అయ్యేటట్లు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 12వ తేదీన పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో తోరణాలతో ఘనంగా స్వాగత వేడుకలను నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో విత్తనాలు, ఎరువులు కొరత లేదని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు.

ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో కాల్వల పరిశీలించి ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ ఇంటింటి నల్లా కనెక్షన్ సర్వే వివరాలను రోజువారీగా నివేదిక అందించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎం.నగేశ్, ఇతర సిబ్బంది తదితర జిల్లా ఉన్నతాధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

దవాఖానను సీజ్ చేయాలి

గద్వాల అర్బన్, జూన్ 10 : రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ దవాఖానలను వెంటనే సీజ్ చేయాలని పీడీఎస్‌యూ నాయకుడు హలీంపాషా, టీఎన్‌ఎస్‌ఎఫ్ నాయకుడు సుభాన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి శశికళను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన రెండు నెలల కాల వ్యవధిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా శిశువు, ఒక గర్భిణి మృతి చెందిందని గుర్తు చేశారు. దవాఖానలో జరిగే మరణాలను బయటపడకుండా రాజకీయ నాయకుల అండదండలతో కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు తక్షణమే ఈ విషయంపై స్పందించి సదరు దవాఖానను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ, టీఎన్‌ఎస్‌ఎఫ్ సంఘం నాయకులు ఉన్నారు.

నేడు సీడ్ ఆర్గనైజర్లతో సమావేశం

గట్టు, జూన్ 10 : సీడ్ పత్తి సాగు సమయంలో బడీడు పిల్లలు బడులను మానివేస్తూ పనులకు వెళ్తున్న క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తాసీల్దార్ సరితారాణి ఈ నెల 11వ తేదీ మంగళవారం రైతువేదికలో సమావేశాన్ని నిర్వహించనున్నారు. సీడ్‌పత్తి సాగులో బాలకార్మికులను ని రోధించడానికి అవసరమయ్యే చర్యలు తీసుకోవడానికి ఆ మె సీడ్ ఆర్గనైజర్లతో మాట్లాడనున్నారు. ఈ సమావేశానికి పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని ఆమె కోరారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి



అమరచింతలో ఎంఈవోకు వినతిని అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

అమరచింత, జూన్ 10: రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని నియంత్రించేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని పీడీఎస్ యూ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా యూనిఫాంలు, పుస్తకాల వి క్రయిస్తున్నారని వాటిని వెంటనే నిలిపివేసేందుకు అధికారులు చర్యలు తీ సుకోవాలని సోమవారం పీడీఎస్ యూ మండల నాయకులతో కలిసి ఎంఈవో భాస్కర్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పీడీఎస్ యూ నాయకులు శివ, శంకర్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూర్‌లో..

ఆత్మకూరు, జూన్ 10: నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్ కోరారు. సోమవారం ప్రైవేట్ పాఠశాలల దోపిడీపై ఎంఈవో భాస్కర్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధిక ఫీజులు, అడ్మిషన్ ఫీజులతో ప్రైవేట్ పాఠశాలలు పేద, మధ్య తరగతి కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమవుతున్న వేళ పాఠశాలల్లోనే బుక్కులు, నోట్ పుస్తకాలు, టై, బెల్ట్, షూస్ తదితర సామగ్రిని విక్రయిస్తూ తల్లిదండ్రులపై ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు.

నిబంధనలకు విరుద్ధంగా నడుచుకుంటూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు చదువును దూరం చేసేలా ప్రైవేట్ పాఠశాలలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వెంటనే పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఈఎస్‌యూ నాయకులు శివ, నరేశ్ పాల్గొన్నారు.

తలసాని శంకర్‌యాదవ్‌కు నివాళి

తలసాని శంకర్‌యాదవ్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ రావుల

వనపర్తి,జూన్ 10: మాజీ పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తమ్ముడు తలసాని శంకర్‌యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఓదార్చారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భీమన్న, దొడ్ల రాములు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గోపాల్‌పేట, జూన్ 10 : మండల కేంద్రానికి చెందిన మండ్ల బాలమ్మ (73) అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం మృతురాలు కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఏఐసీసీ స్టేట్ కోఆర్డినేటర్ ఆదిత్యరెడ్డి అందజేసిన ఆర్థిక సాయాన్ని అందజేశారు. పరామర్శించిన వారిలో నాయకులు లక్ష్మణ్, దేవరాజు, ప్రేమ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, బాలకృష్ణ, పుల్లయ్యాదవ్ ఉన్నారు.

విద్యార్థినికి సన్మానం

కొత్తకోట, జూన్ 10 : కొత్తకోట పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థిని పి.సౌమ్య జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబర్చి 6,931ర్యాంక్ సాధించింది. దీంతో సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ మాలతి, అధ్యాపకులు విద్యార్థిని శాలువాతో సన్మానించారు.

కరపత్రాలు విడుదల

కొత్తకోట, జూన్10 : మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలో ఉన్న దత్తకోటిలింగేశ్వర 17వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కరపత్రాలను సోమవారం ఆలయ కమిటీ సభ్యులు విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త శేఖరయ్య మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజు కాలభైరవ, పసుపాత హోమాలు, రెండో రోజు కోటిలింగేశ్వరస్వామికి పుష్పాభిషేకం, బిల్వాభిషేకం, మూడో రోజు జ్ఞానాంబిక దేవికి పుష్పాభిషేకం, నాలుగో రోజు శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహేశ్వర్, అర్చకులు జగదీశ్, అనిల్, శివ పాల్గొన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవ కరపత్రాలను విడుదల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

కొనసాగుతున్న బడిబాట

- సర్కారుబడుల్లో వసతులపై తల్లిదండ్రులకు అవగాహన
- విద్యార్థులను చేర్పించాలని ప్రచారం
- ర్యాలీలు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు

అమరచింతలో హెచ్‌ఎంలకు యూనిఫాంలను అందజేస్తున్న ఐకేపీ అధికారులు

అయిజ, జూన్ 10 : పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో 'బడిబాట' కార్యక్రమం జోరుగా సాగుతున్నది. ఈ నెల 6 నుంచి ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తోంది. అందులో భాగంగా హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ఊరూరా పర్యటిస్తూ సర్కారుబడుల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లవిద్యను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఉపాధ్యాయులు వివరిస్తున్నారు. ఆయా పాఠశాలల పరిధిలో ర్యాలీ తీస్తూ తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. కార్యక్రమంలో హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ప్రహ్లాదరెడ్డి విద్యాశాఖ అధికారులు, హెచ్‌ఎంలను ఆదేశించారు. సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా అన్నిశాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు, హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో కమిషనర్ సత్యానంద్, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య

వడ్డేపల్లి, జూన్ 10 : ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య లభిస్తుందని ఎంఈవో నరసింహ తెలిపారు. సోమవారం శాంతినగర్‌లోని లక్ష్మినాగిరెడ్డి కళాశాలలో హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ బడిలో పిల్లలు చేరేవిధంగా చూడాలని ఆయన హెచ్‌ఎంలకు సూచనలు ఇచ్చారు. సీఆర్పీలు పాఠశాలలు తెరిచేలోపు పాఠ్యపుస్తకాలు సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ రజితమ్మ. ఎంపీడీవో రమేశ్‌కుమార్, హెచ్‌ఎంలు పుష్పలత పాల్గొన్నారు.

పాఠశాలలకు యూనిఫాంలు పంపిణీ

ధరూరు, జూన్ 10 : మండలంలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన యూనిఫాంలను ప్రధానోపాధ్యాయులకు అందజేసినట్లు సీసీ నవీన్‌కుమార్ తెలిపారు. మండలంలోని కొత్తపాలెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సోమవారం యూనిఫాంలను గ్రామ పెద్దల సమక్షంలో అందజేశారు. కార్యక్రమంలో షబ్బీర్, వీవోఏలు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో చేర్పించాలి

పెద్దమందడి, జూన్ 10 : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించి ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దొడగుంటపల్లి గ్రామంలో హెచ్‌ఎం సురేందర్‌రెడ్డితోపాటు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ బడులపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, , మధ్యాహ్న భోజనం, యూనిఫాం అందజేస్తుందన్నారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, మధుసూదన్, నాగరాణి ఉన్నారు.



పెబ్బేరులో బడిబాటలో పాల్గొన్న ఎంఈవో

బడీడు పిల్లలు పాఠశాలలోనే ఉండాలి

మల్దకల్, జూన్ 10 : బడీడు పిల్లలు పాఠశాలలోనే ఉండాలని, అలా కాకుండా మెకానిక్ షాపులు, హోటళ్లు, కిరాణం షాపుల్లో లేబర్‌గా ఉండడం చాలా సిగ్గుచేటని మండల స్పెషల్ ఆఫీసర్ సీతమ్మ కాంతమ్మ అన్నారు. మండలకేంద్రంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా రైతువేదిక భవన్‌లో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 6నుంచి14 ఏండ్ల వయస్సు పిల్లలందరూ పాఠశాలలోనే ఉండాలని, అందుకు అధికారులందరూ ప్రణాళికతో ముందకు వెళ్లాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై ఈశ్వరయ్య, ఏపీఎం నరహరి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రమేశ్, నర్సింహస్వామి, రాజేందర్, హాస్టల్ వార్డెన్ కృష్ణ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగరాణి, ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

స్కూల్ యూనిఫాంల అందజేత

గట్టు, జూన్ 10 : సెర్ప్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు కుట్టిన విద్యార్థుల యూనిఫాంలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీఎం సాంబశివుడు మాట్లాడుతూ ఇప్పటివరకు 20పాఠశాలలకు యూనిఫాంలను అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీసీలు జయకర్, జ్యోతి, ఆంజనేయులు, సుదర్శన్, రామకృష్ణ, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

అందరూ భాగస్వాములు కావాలి

గట్టు, జూన్ 10 : బడిబాటలో అందరినీ భాగస్వాములను చేయాలని ఎంపీడీవో చెన్నయ్య స్పష్టంచేశారు. బడిబాటపై ప్రత్యేక సమావేశాన్ని మండల కాంప్లెక్స్ సమావేశపు హాల్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీఏలు, వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను పెంచడానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల వల్ల కలిగే ప్రయోజనాలకు విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందుతుందనే విషయాన్ని తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ సరితారాణి, ఏపీఎం సాంబశివుడు, హెచ్‌ఎం నర్సింహులు పాల్గొన్నారు.

బడిబాటపై ప్రత్యేక సమావేశం

ఉండవెల్లి జూన్ 10 : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బీసమ్మ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంపై సోమవారంప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని జూన్ 6 నుంచి 19 వరకు నిర్వహిస్తుందన్నారు. కావున ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు బాధ్యతగా బడిబయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలలో ప్రవేశం కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జబ్బార్, ఎంఈవో శివప్రసాద్, వైస్ ఎంపీపీ దేవన్న, ఉపాధ్యాయులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతివిద్యార్థి బడికి వెళ్లాలి..

ఎర్రవల్లి చౌరస్తా, జూన్ 10 : ప్రతివిద్యార్థి బడిబాటపట్టాలని ఎంపీడీవో అజర్‌మొహినుద్దీన్, ఎంఈవో రాజు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రం ఎస్ఎస్ ఆడిటోరియంలో హెచ్‌ఎంలకు, ఉపాధ్యాయులకు, ఎంఆర్‌సీ అధికారులకు బాడిబాట కార్యక్రమం సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ప్రత్యేక అధికారి విజయ్‌కుమార్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లోని ప్రతివిద్యార్థి బడిబాట పట్టాలని, విద్యార్థుల హాజరుశాతం పెంచాలన్నారు. అదేవిధంగా ప్రతిగ్రామంలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం సమావేశం ఏర్పాటు చేయాలని, ఆదర్శ పాఠశాలలో వసతులు సకాలంలో పూర్తిచేయాలని సూచించారు.

ప్రభుత్వ బడుల్లోనే చదివించాలి

పెబ్బేరు, జూన్ 10: మెరుగైనవిద్యతోపాటు, మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని పెబ్బేరు ఎంఈవో జయరాములు అన్నారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన పట్టణంలో పర్యటించారు. సందర్భంగా మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ప్రభుత్వం